**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:104 | volume::1, Issue:104 | బుధవారం 12 నవంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 3.00


## అంగోలా స్వాతంత్ర్య వేడుకల్లో భారత రాష్ట్రపతి



లువాండా (అంగోలా) అంగోలా స్వాతంత్ర్యం 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లువాండాలో నిర్వహించిన వేడుకల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అంగోలా అధ్యక్షుడు జోవ్ మాన్యువెల్ గోన్సాల్వెస్ లోరెన్సో ఆహ్వానం మేరకు రాష్ట్రపతి ముర్ము ఈ వేడుకల్లో పాల్గొన్నట్లు రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. ప్రాచా డా రిపబ్లికా వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగోలా సైనిక దళాలు, సాంస్కృతిక బృందాలు ఆకట్టుకునే ప్రదర్శనలు అందించాయి. అంగోలా స్వాతంత్ర్య పోరాటం, జాతీయ గర్వం, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ వేడుకల్లో రాష్ట్రపతి ముర్ము, అధ్యక్షుడు లోరెన్సోతో కలిసి ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ, "అంగోలా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ప్రపంచానికి ప్రేరణ. స్వాతంత్ర్యం కేవలం దేశానికి మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ఆత్మగౌరవానికి ప్రతీక" అని పేర్కొన్నారు. అంగోలా ప్రజలకు భారత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలుపుతూ, ఇరుదేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్–అంగోలా దేశాలు పలు రంగాల్లో వాణిజ్యం, విద్య, సాంకేతిక, ఇంధన, వ్యవసాయ రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందిస్తున్నాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమం ఇరుదేశాల స్నేహబంధానికి నూతన మైలురాయిగా నిలిచిందని అంగోలా మీడియా వ్యాఖ్యానించింది.


## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్

- 407 పోలింగ్ కేంద్రాల్లో మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు...
- సాయంత్రం 6 గంటల వరకు 48.42% ఓటింగ్ నమోదు...
- మూడు ప్రధాన పార్టీల మధ్య ఉత్కంఠభరిత పోటీ...
- 14న ఓట్ల లెక్కింపు – ప్రధాన అభ్యర్థుల భవితవ్యం నిర్ణయం...

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక పోలింగ్ మంగళవారం సాయంత్రం ప్రశాంతంగా ముగిసింది.



సాయంత్రం 5 గంటల వరకు 48.42 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. నెల రోజులుగా సాగిన ప్రచారానికి ముగింపు పలుకుతూ, మూడు ప్రధాన పార్టీల మధ్య ఉత్కంఠభరిత పోటీ చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీఆర్ఎస్ తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, బీజేపీ తరఫున లంకల దీపక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. వీరితో పాటు మరో 55 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 4 లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించే అర్హత కలిగి ఉన్నారు. ఈ ఎన్నికలో 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, 139 ప్రాంతాల్లో మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 900 మంది సిబ్బందిని నియమించగా, భద్రతా వ్యవస్థను పటిష్టం చేయడానికి 139 డ్రోన్ కెమెరాలను వినియోగించారు. కొన్నిచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు తలెత్తినా, పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈసారి పోలింగ్ సరళిని రియల్‌టైమ్‌లో పర్యవేక్షించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక యాప్ ఉపయోగించింది. ప్రతి రెండు గంటలకు ఒకసారి ప్రిసైడింగ్ అధికారులు ఓటింగ్ వివరాలను నమోదు చేశారు. గత ఎన్నికల్లో



జూబ్లీహిల్స్‌లో ఓటింగ్ శాతం ఎప్పుడూ 50% దాటలేదని అధికారులు తెలిపారు. 2024లో 45.59%, 2023లో 47.58%, 2019లో 39.89%, 2018లో 45.59% మాత్రమే ఓటింగ్ నమోదు అయింది. ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు సమయాన్ని ఒక గంట పొడిగించారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులను బూత్‌లకు తరలించేందుకు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున వాహనాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా ముగిసిందని, ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు 14న వెల్లడవుతాయని అధికారులు తెలిపారు.

## అందెశ్రీకి అశ్రునివాళి




హైదరాబాద్ : తెలంగాణ గీతం రచయిత, ప్రజా కవి, ఉద్యమ గళం అందెశ్రీ పార్థివ దేహానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అశ్రునివాళి అర్పించారు. సన్నిహిత మిత్రుడైన అందెశ్రీ ఆకస్మిక మరణం తన మనసును ముక్కలుగా చేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ఘట్‌కేసర్‌లో జరిగిన అంతిమక్రియల్లో స్వయంగా పాల్గొని, పాడెను మోసి చివరి గౌరవం తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపమైన అందెశ్రీ జీవితం, కవిత్వం గురించి సీఎం స్మరించుకున్నారు. జయశంకర్ స్టేడియం లాలాపేట్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు సాగింది. వేలాది అభిమానులు, సాహిత్యప్రేమికులు, ఉద్యమ కార్యకర్తలు కన్నీటి కన్నులతో వీడ్కోలు పలికారు. "జయజయహే తెలంగాణ" నినాదాలతో అంతిమయాత్ర మార్మోగింది. తెలంగాణ భూమి కోసం కలం పట్టిన ఆ కవి ఇక లేడన్న నిజం సాహిత్యలోకాన్ని కదిలించింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు సంప్రదాయ పద్ధతిలో కర్మకాండలు నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చి, అందెశ్రీ కవిత్వం తెలంగాణ స్ఫూర్తిగా తరతరాలకు నిలుస్తుందని అన్నారు. అంతిమయాత్రలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు వేంపల్లి నరేందర్ రెడ్డి, కేశవరావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ పోలింగ్‌లో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై కేసులు




- ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై పోలీసుల చర్య...
- మధురానగర్, బోరబండ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు...
- చట్టం ముందు అందరూ సమానం అని స్పష్టం చేసిన పోలీసులు...

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై హైదరాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలువురు ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై కేసులు నమోదయ్యాయి. మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, రాందాస్‌లపై రెండు కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా, బోరబండ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌లపై మరో కేసు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి సాక్ష్యాలు సేకరించారని పోలీసులు వెల్లడించారు. పోలింగ్ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాలు, అనుమతిలేని ర్యాలీలు, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రజాస్వామ్య ప్రక్రియను పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. "ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలంటే ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి వ్యవహరించాలి" అని హెచ్చరించారు. అలాగే, నియమావళిని ఉల్లంఘించినట్లు ఎవరైనా గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారమివ్వాలని పౌరులను కోరారు. ఈ ఘటనల నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలీసు పహారా మరింత పెంచారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షణ కొనసాగుతోంది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సీనియర్ అధికారుల ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఢిల్లీ పేలుడు ఘటనాపై సమీక్ష



న్యూ ఢిల్లీ: ఢిల్లీ ఎర్రకోట సమీపంలోని కార్ పేలుడు ఘటనపై కేంద్రమంత్రి అమిత్ శా సీనియర్ సెక్యూరిటీ అధికారులతో సమీక్షలు నిర్వహించారు. చర్యలు చేపట్టి, ఈ ఘటనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరినీ వెతికి దండించవలసినట్లు" అధికారులను ఆదేశించారు. ఆ సమీక్షలో వ్యవహరించిన అధికారులకు అమిత్ శాకు పూర్తి స్థాయిలో విషయాన్నీ అప్‌డేట్ ఇచ్చినట్లు కేంద్ర ప్రకటన స్పష్టం చేసింది. అందుబాటులో ఉన్న ప్రాథమిక నివేదికల ప్రకారం, పేలుడు ఒక నడుస్తున్న కారులో జరిగినట్లు గుర్తించబడి, ఇప్పటివరకు కేసులో పలు మృతులతో పాటు గాయపడ్డవారున్నారుబీ అనేక సామాన్య వాహనాలు, పరిసర భవనాలకు నష్టం ఏర్పడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. దర్యాప్తు దీర్ఘంగా, విస్తృతంగా జరుస్తున్న నేపథ్యంలో కేంద్రం స్పందన ఘనంగా ఉండి, అవసరమైతే ఉగ్రవాద నిరోధక చట్టాల పరిధిలోనూ విచారణ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

## డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆలస్యం పై జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన

- డిండి లిఫ్ట్ పూర్తైతే వేలాది కుటుంబాలకు లాభం...
- ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఒత్తిడి చర్యలను పెంచుతాం...



కిష్టరాయినిపల్లి జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలోని కిష్టరాయినిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రాజెక్టు ఆలస్యం పై ఆవేదన వ్యక్తం చేశారు. డిండి లిఫ్ట్ పూర్తి అయితే వేలాది మంది రైతులు, బాధితులు తక్షణ లాభం పొందగలరిజనిగి, అందుకే ప్రాంతీయ ప్రజల పెద్ద మనసుతో ల్యాండ్ ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. 2015లోనే ప్రాజెక్టు పూర్తయితేకూడా సమస్యలు ఉండేవి కాదుబీ కానీ పనులు ఏడాదులుగా ఆలస్యం అవుతున్నాయని, దాదాపు 11 ఏళ్లు ఆలస్యం కావడం వల్ల అప్పట్లో చిన్న వయసులో ఉన్న వ్యక్తులు ఇప్పుడు పెద్దవయస్కులు అయ్యారని, చాలా మందికి అప్పుడప్పుడు పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదుంది అని ఆమె స్పష్టం చేశారు. అప్పటి ధరలు ప్రస్తుతం ఉన్న ధరలతో పోలిస్తే చాలా తేడా ఉందని, అందుకే సరైన పరిహారాలు ఇవ్వబడాల్సిన అవసరముంటుందన్నారు. అంతే కాకుండా నిర్వాసితులకి ఇల్లు లేదా ప్రత్యామ్నాయ కాలనీలు కట్టి అందించకపోవడం, ప్రజలను తాత్కాలికంగా నిలిపి ఉంచడానికి చట్టం ప్రకారం నెలల ఖర్చు ఇవ్వాల్సిన అంశం కూడా అమలు కాకుండా ఉన్నదని కవిత ఉల్లేఖించారు.

## బీహార్‌లో ఎగ్జిట్ పోల్స్ ప్రకారం

### ఘన విజయం దిశగా బీజేపీ కూటమి




పట్నా, నవంబర్ 11 :బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎన్డీయే ప్రభంజనం సృష్టించబోతోందని తాజా ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. నేడు ముగిసిన రెండో విడత పోలింగ్ అనంతరం విడుదలైన దాదాపు అన్ని సర్వేలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి భారీ ఆధిక్యం ఉన్నదని వెల్లడించాయి. ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమి అయిన మహాగట్బంధన్‌కు ఈసారి ఓటర్ల తీర్పు ప్రతికూలంగా ఉన్నట్లు అంచనా వేస్తున్నాయి. వివిధ జాతీయ సర్వే సంస్థలు ప్రకటించిన వివరాల ప్రకారం, ఎన్డీయే కూటమికి 130 నుంచి 167 సీట్లు దక్కే అవకాశం ఉన్నట్లు సూచించాయి. మరోవైపు, మహాగట్బంధన్ 70 నుంచి 108 స్థానాల వరకు పరిమితం కావచ్చని తెలిపాయి. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 122 సీట్ల మేజిక్ ఫిగర్ అవసరం. ఆ లక్ష్యాన్ని ఎన్డీయే సునాయాసంగా అధిగమించనుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ ఒకే స్వరంతో చెబుతున్నాయి. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని 'జన్ సురాజ్' పార్టీ ప్రభావం చూపుతుందని ఊహించినా, ఫలితాలు నిరాశ కలిగించాయని సర్వేలు సూచిస్తున్నాయి.

# గజ్వేల్ తహసిల్దార్ కారుకు తప్పిన ప్రమాదం

**-అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టిన కారు...**

**నవంబర్ 11 కోహెడ (మన వార్త ప్రతినిధి)**గజ్వేల్ తహసిల్దార్ శ్రవణ్ కరీంనగర్ నుంచి గజ్వేల్ తహసిల్దార్ కార్యాలయానికి మంగళవారం తన కారులో డ్రైవ్ చేసుకుంటూ వస్తుండగా ఉదయం 11 గంటల సమయంలో సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శంకర్ నగర్ ప్రధాన జాతీయ రహదారి వద్ద కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ యొక్క ప్రమాదంలో కారు ముందుభాగం దెబ్బతిన్నప్పటికీ, తహసిల్దార్ శ్రవణ్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.




# టిఆర్టిఎఫ్ ముస్తాబాద్ మండల శాఖ ఎన్నికలు

**-టిఆర్టిఎఫ్ ముస్తాబాద్ మండల అధ్యక్షునిగా మహేషుని లక్ష్మీనారాయణ...**

**-ప్రభుత్వం వెంటనే పిఆర్సిని అమలు చేయాలి...**

**-టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 11** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ముస్తాబాద్ మండల శాఖ ఎన్నికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో జరిగినవి. మండల కమిటీని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలోఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగాజిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, పరిశీలకులుగా రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్ ఈ ఎన్నికలు నిర్వహించగా టిఆర్టిఎఫ్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడుగా మహేషుని లక్ష్మీనారాయణ (జెడ్పి హెచ్ ఎస్ ఆవునూర్) ను, ప్రధాన కార్యదర్శిగా ఓరగంటి భాస్కరాచారి (జెడ్పిహెచ్ఎస్ నామాపూర్ ) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా బెజుగామ పావనశ్రీ జిల్లా కౌన్సిలర్లుగా శనిగరం భాస్కర్, శాస్త్రుల శ్యామ్ సుందర్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ నివేదికను తెప్పించుకుని పి.ఆర్.సిని అమలు చేయాలన్నారు. పిఆర్సి గడువు సుమారు రెండున్నర సంవత్సరములు గడిచి పోయిందన్నారు. అదేవిధంగా పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధించి అన్ని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలని కోరారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, బెజుగామ పావన శ్రీ, శాస్త్రుల శ్యామ్ సుందర్ శర్మ, మహేషుని లక్ష్మీనారాయణ, ఓరగంటి భాస్కరాచారీ, శనిగరం భాస్కర్, పోతుగంటి రమేష్, పేరుక వెంకటేశ్వరరావు, గుగులోత్ రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్ కోటగిరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కరాటే పోటీలలో వేములవాడ విద్యార్థుల ప్రతిభ

**-ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన ఉప్పుల పవన్ రాజ్....**

**వేములవాడ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి )**జాతీయ కరాటే పోటీలలో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతోపాటు జూనియర్ ఓపెన్ కుమ్మితే విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు. ఇటీవలే కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సి ఎస్ కె ఐ ఫౌండర్ ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకి న వా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు., కుమితే విభాగాలలో నాంపల్లి రిశ్విన్ బంగారం, బొడిగె క్రాంతి కుమార్ బి. భవ్యష్, సరస్వతి, సిహెచ్ సూర్య జయచంద్ర , ఎల్. రానా విరాట్, వెండి పతకాలు, సిద్ధు,బి.దీవెర్ష్ జి. విగ్నయ్య, జి. వేదనశీ, పి. కార్తీక్, ఎన్. సన్మయ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒ కిన వా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె. వసంత్ కుమార్, కుమార్ , సీనియర్ మాస్టర్లు మొండయ్య, సంపత్ కుమార్, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, లింగయ్య, లింగయ్య టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనకరపు రాజశేఖర్, ఎం. తిరుపతి, లోలోపు రాజు, తదితరులు అభినందించారు.



# ఘనంగా 137వ డా"మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**పెబ్బేరు.నవంబర్ 11(మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం స్కూల్ నందు స్వాతంత్ర సమరయోధులు భారత రత్న తొలి విద్య శాఖ మంత్రి డా"మౌలానా అబుల్ కలాం ఆజాద్137వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పెబ్బేరు మండల ఎంఐఎంపార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ భారతదేశ తొలి విద్యశాఖ మంత్రిగా విద్య అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప మహానుభావుడు స్వాతంత్ర్య సమరయోధుడు,డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధన కోసం వారి స్ఫూర్తిగా పని చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోఏ ఎంఐఎంజనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్. హాజీ. ఉర్దూ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఫిరోజ్,తదితరులు పాల్గొన్నారు



# కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం లో ప్రారంభమైన సుప్రభాత సేవ



**కొండగట్టు, నవంబర్ 11(మన వార్త ప్రతినిధి,)**జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో సుప్రభాత సేవను ఆలయ అధికారులు ప్రారంభించారు. ఉదయం 5 గంటలకు నాదస్వర ధ్వనులతో స్వామివారి మేలుకొలుపు నిర్వహించగా, అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొని దైవదర్శనం చేసుకున్నారు.మొదటి రోజే సుప్రభాత సేవ ఘనంగా జరిగింది.ప్రతి రోజు ఉదయం భక్తుల సహకారంతో సుప్రభాత సేవ నిర్వహిస్తామని, స్వామివారి సేవలో పాల్గొనేవారికి తీర్థప్రసాదాలు అందజేస్తామని తెలిపారు. సుప్రభాత సేవను ప్రతిరోజూ నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి





**-నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 11(మన వార్త)**స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి ఇంచార్జి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు. ఇక్కడ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**-విద్యతోనే మార్పు సాధ్యం...**

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్...**

**-టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు...**

**-అలరించిన విద్యార్థుల నృత్యాలు...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 11(మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం మంగళవారం ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఏమి చదువుతున్నారు? తర్వాత ఏమి చదువుతారు? వారు ఆసక్తి ఏంటి? అని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు టీచర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను నిర్వాహకులు సన్మానించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాలయంలోని లైబ్రరీలో బుక్స్, దిన పత్రికలు చదవాలని సూచించారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థిని కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా సరే అత్యున్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. పలు ఉదాహరణలు వివరించారు. మంచిగా చదివే వారికే ఉన్నత అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని తరగతుల సిలబస్ ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలని, గత పది సంవత్సరాల బోర్డ్ పరీక్ష పేపర్స్ తీసుకొని, ఫైనల్ పరీక్ష వరకు సాధన చేయించాలని ఆదేశించారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని మంచిగా విద్యను అభ్యసించి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్ తదితర వృత్తులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని సూచించారు. ఇష్టపడి చదివి.. ప్రతి సబ్జెక్టులో రాణించాలని, పోషకాహారం నిత్యం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా. మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# ఏటీసీతో ఉపాధి అవకాశాలు మెరుగు

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-మండేపల్లిలోని ఏటీసీ కేంద్రంలో పరిశీలన...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ - 11(మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)తో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఏటీసీలోని సీ ఎన్ సీ మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఈఎం కోర్సుల్లో బాగంగా వివిధ యంత్రాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? విద్య బోధన, ప్రాక్టికల్ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం ఎంత విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ ను అడగగా, 172 మంది విద్యార్థులకు గాను 166 మంది చదువుతున్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లారు. వివిధ కోర్సుల ల్యాబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తరగతులకు వచ్చే విద్యార్థులు ప్రతి అంశాన్ని లోతుగా తెలుసుకోవాలని, ప్రాక్టికల్ ను కూడా నిత్యం సాధన చేయాలని సూచించారు. ఈ దశలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగానికి, వృత్తి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నిముషం విలువైనదని, తరగతులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, తహసీల్దార్ జయంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా డైయిరీతో మహిళాభివృద్ధి

**-డిప్యూటీ సీఎం భట్టి కి కృతజ్ఞతలు...**

**-ఇందిరా డైయిరీ నూతన అధ్యక్షురాలు లలిత...**

**మధిర,నవంబర్ 11(మన వార్త):**మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలోనే తొలిసారిగా మధిర నియోజకవర్గంలో ఇందిరా డైయిరీని ఏర్పాటు చేయటం జరిగిందని ఇందిరా డైయిరీ నూతన అధ్యక్షురాలు బందెల లలిత తెలిపారు. మంగళవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఇందిరా డైయిరీ నూతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ,మధిర నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళ కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ప్రధానమైన లక్ష్యంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2013లో ఇందిరా డైయిరీ ని రూపకల్పన చేయటం జరిగిందన్నారు.బోనకల్ మండల కేంద్రంలో డైయిరీ నిర్మాణానికి 9.24 ఎకరాల భూమిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేటాయించారన్నారు.నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పాలు సేకరించినందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మహిళలకు సబ్సిడీ ద్వారా గేదెలు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.కొన్ని గ్రామాల్లో పాల సేకరణ కూడా కొనసాగుతుందన్నారు.త్వరలోనే ప్రతి గ్రామం నుండి పాల సేకరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసియాలకు అనుగుణంగా ఇందిరా మహిళా డైయిరీ పాలకవర్గం పనిచేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. మహిళ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డిఆర్ డిఏ పిడి సన్నాసయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డైయిరీ కార్యదర్శి చాంద్ బీ, డైరెక్టర్లు అన్నపూర్ణ, రేణుక, రమణ, వీరమ్మ, మహాలక్ష్మి,శారద, ఎల్లారీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 11( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కలసికట్టుగా కృషి చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం పేరిట సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, చుంచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి,సుజాత నగర్ మండల సిపిఐ కార్యదర్శి హనుమంత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వాడకంతో చాలా మంది యువత పెడదోవపడుతున్నారని, మత్తులో నేరాలు చేస్తూ జైలుకు వెళుతున్నారన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు.



## ప్రతి ప్రాణం తిరిగి రానిదే-ప్రమాదాలు మానవ తప్పిదాలే: కాదాసి అమరేందర్

**కరీంనగర్ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా కు చెందిన కాదాసి అమరేందర్ అనే యువకుడు సోమవారం నాడు కరీంనగర్ గీతాభవన్ చౌరస్తాలో మద్యం తాగి డ్రైవింగ్ చేయకండి ఓవర్ స్పీడ్ వెళ్లకండి ఈ మధ్య జరిగిన ప్రమాదాలతో నా హృదయం చలించిపోయింది అని ఫ్లకార్డ్ పట్టుకొని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కాదాసి అమరేందర్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చాలా మంది రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధ అనిపించింది అందులో ఎక్కువ మంది యువకులు ఉండడం వారు మద్యం తాగి వాహనం నడపడం నడపడం వలన ప్రమాదాలు జరిగాయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితి చూసి నేను చలించిపోవడం జరిగింది వాహనాలు నడిపే వారు ఎంత అనుభవం ఉన్న మన అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు అలసత్వ ఉండకూడదు మీరు మీ కుటుంబ సభ్యుల గురించి ఆలోచన చెయ్యండి అని అన్నారు ఈ సందర్భంగా పలువురు అమరేందర్ ను అభినందించారు




# కార్తీక మాస ఉసిరి వన భోజన మహోత్సవం

**పెబ్బేరు.నవంబర్11(మన వార్త ప్రతినిధి)**కార్తీక మాసంపురస్కరించుకొని కార్తీకమాసంలో భక్తులు ఉసిరి వనభోజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పెబ్బేరు పట్టణంలో కార్తీకమాసంలో కార్తీకమాస దీక్షలు చేపట్టిన మహిళలు కుటుంబ సమేతంగా మంగళవారం బీచుపల్లి,రంగాపురం ఆంజనేయస్వామి వనంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు,హారతులు,ఉసిరి చెట్టుకు ద్వారా బంధనం చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అందరు మహిళలు కలిసి వనంలోనే వనభోజన కార్యక్రమాన్ని ఆచరించారు.కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉసిరి చెట్టు పూజలు నిర్వహించి వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి ఆలయ సేవా సమితి సభ్యులు,అయ్యప్ప స్వాములు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**కల్వకుర్తి నంబర్ 11 మన వార్త ప్రతినిధి** ఘనమైననివాళులు అర్పించినకల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి తెలంగాణ ముస్లిం మైనార్టీ సంక్షేమ పాఠశాల మరియు కళాశాలలో స్వాతంత్ర సమర యోధుడు,భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొనికార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూదేశ స్వాతంత్ర్య పోరాటంలో దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.విద్యార్థులు బాగా చదివినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందనిఅన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు కిరణ్మయి,చంద్రకళ మాజీ కౌన్సిలర్ ఎజస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రమాకాంత్ రెడ్డి,మసూద్,రేష్మ, రెహానా,జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, ముక్తాదర్,రహీమ్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# తాగి వాహనం నడిపిన 18 మందికి జరిమానా...

**-ఎస్సై సిరిసిల్ల అశోక్...**

**ఇల్లంతకుంట,నవంబర్ 11 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో పోలీసుల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 18 మంది పట్టుబడ్డారు.మంగళవారం కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి,జీవన్‌లు,వాటి కేసులు రెండవ తరగతి మెజిస్ట్రేట్ జయశ్రీ ముందు ప్రవేశపెట్టగా, మొత్తం రూ.26,000 జరిమానా విధించబడింది అని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ,తాగి వాహనం నడపడం మీ ప్రాణాలకే కాదు,ఇతరుల ప్రాణాలకు కూడా పెద్ద ముప్పు అని హెచ్చరించారు.అలాగే హెల్మెట్ పెట్టకపోవడం,సరైన పత్రాలు లేకుండా వాహనం నడపడం,మైనర్ పిల్లలకు వాహనాలు అప్పగించడం వంటి నియమాల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

**-అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్...**

**పెబ్బేరు.నవంబర్11( మన వార్త ప్రతినిధి)** అలంపూర్ బార్అసోసియేషన్ అధ్యక్షుడుజి.శ్రీనివాస్.జనరల్ సెక్రెటరీ క్యాతూరు నరసింహ మరియు ఇతరప్రముఖ న్యాయవాదుల అధ్యక్షతన న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవస్థానం నుండి హైదరాబాద్ గవర్నర్ భవనం వరకు వెళ్లి గవర్నర్.కు వినతి పత్రం ఇవ్వడానికిపాదయాత్ర ద్వారా బయలుదేరిన న్యాయవాదులురంగాపురం గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వెయ్యడం జరిగింది లాయర్లకు సంఘీభావంగా వనపర్తి జిల్లా బిజెపి ధార్మిక సెల్ ఎండోమెంట్ కొకన్వీనర్ జె.భగవంతుయాదవ్ సంఘీభావంగా యాత్రలో పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో మల్దకల్ మాజీ జెడ్పిటిసి భాస్కర్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ నరసింహ.రంగాపూర్ గ్రామస్తులు యువకులు.పాల్గొనిమద్దతు తెలియజేశారు




# దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన మైనంపల్లి...


**చిన్న శంకరంపేట నవంబర్ 11( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలోని శ్రీ శివ పంచాయతన హనుమాన్ దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ విభవంగా నిర్వహించారు ఆలయంలో గణపతి హోమం, అభిషేకం, నవగ్రహ పూజ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, వార్షికోత్సవ వేడుకలకు హాజరైన మైనంపల్లికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామానికి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని మిర్జాపల్లి స్టేషన్ నుండి మిర్జాపల్లి గ్రామానికి రావాలన్న పోవాలన్న ఇబ్బందుల పాలవుతున్నామని ఆయన దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన మైనంపల్లి గ్రామస్తులతో మాట్లాడి వెంటనే ప్రజలకు ఇబ్బందులు కాకుండా రోడ్డు పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ జంగారై సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, శ్రీమాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ గౌడ్, యాదవరావు జనార్ధన్ రాజిరెడ్డి, మోహన్ నాయక్, రాజాసింగ్ చిరంజీవి,లింగమూర్తి, గణేష్, బైరయ్య, శ్రీనివాస్ గౌడ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# నా సొంత భూమిని నా పేరుపై పట్టా చేయండి

**-నా సొంత భూమి నాపై పట్టు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన తాళ్ళ లక్ష్మి...**

**ఎల్కతుర్తి నవంబర్ 11 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం లోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన తాళ్ల లక్ష్మి s/o భర్త రాజమౌళి మరియు కుమారుడు తాళ్ల కిరణ్ ఇద్దరూ మరణించారు. ప్రస్తుతం నాకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. 1) బుర్ర లీల,2) దాసరి లక్ష్మి,3)బొనగాని సుమలత (మమత),,ఇందులో నా చిన్న కుమార్తె బొనగాని సుమలత నన్ను ఆరోగ్యరీత్యా నన్ను పట్టించుకోవడం లేదు, కనీసం నన్ను చూడడం లేదు. అయితే నా పెద్ద కుమార్తెలు బుర్రలీల మరియు దాసరి లక్ష్మి... మీరు ఇద్దరు కుమార్తెలు నన్ను ఆరోగ్య రీత్యా చూసుకుంటున్నారు... నాలుగు సంవత్సరాలుగా నా పెద్ద కూతురు దగ్గరనే ఉంటున్నాను కనుక నా పేరుమీద సొంతంగా ఉన్న భూమి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:సర్వే నంబర్ 197/D లో 0.09 గుంటలు,,,సర్వే నంబర్ 197/ లో 0.09 గుంటలు,,,సర్వే నంబర్ 178/E లో 0.15 గుంటలు,,,మొత్తం 0.33 గుంటలు సొంత భూమి కలిగి ఉన్నాను.కాబట్టి పై భూమిని నా పేరుపై పట్టా చేయవలసిందిగా మరియు తగిన న్యాయం చేయవలసిందిగా తహసీల్దార్ ని వేడుకుంటున్నాను. నా భూమి నాపై ఉంటే నా ముగ్గురు కూతుర్లు చూసుకుంటారని నా భూమి నా పేరుపైన చేయాలని తాసిల్దార్ గారికి నా భూమి నా పేరుపైన చేయాలని ఎల్కతుర్తి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.



# మాదాసి కురువ సర్టిఫికెట్ ఇవ్వాలి



**దేవరకద్ర,నవంబర్11(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో మాదాసి కురుమ సంఘం ఆధ్వర్యంలో మాదాసి కురువ సర్టిఫికెట్ ఇవ్వాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, నారాయణ,నరసింహ,చంద్రయ్య,రమేష్,రాము,నాగరాజ్, శ్రీనివాసులు,ఎర్రన్న,గోపాల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి...

**చిన్న శంకరంపేట నవంబర్ 11( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్థానిక పోలీస్ స్టేషన్ పరిసరాలను ఆయన పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు, పలు కేసులకు సంబంధించిన ఫైల్లను




పరిశీలించి వాటిపై ఎస్సై నారాయణ గౌడ్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. విధులలో అందరు కూడా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రౌడీలు మరియు అనుమానితులతో మాట్లాడి వారికి సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు, సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్ తోపాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవసేవగా సర్వప్రాణి సేవ

**-శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు..సదానిరంజన్‌కు సన్మానం...**

**ఎల్కతుర్తి నవంబర్ 11 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో శ్రీ పశు పతినాథ్ దేవస్థానం లో మంగళవారం భగవద్రామానుజాచార్యుల ఉపదేశాల స్ఫూర్తితో "మాధవసేవగా



సర్వప్రాణి సేవ" లక్ష్యాన్ని ఆచరణలో పెట్టడం లక్ష్యంగా వికాస తరంగిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య సేవగా భగవత్, భాగవత సేవ'' కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం...అర్చకులు సిద్ధాంతి సదానిరంజన్ ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.సమానత్వంతో కూడిన ధార్మిక జీవనాన్ని ప్రజల్లో విస్తరింపచేసిన దయాసముద్రుడు శ్రామానుజాచార్యుల బోధనలను స్ఫూర్తిగా తీసుకొని, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో 108 దివ్యదేశాలతో కూడిన సమతామూర్తి రామానుజాచార్యుల దివ్య విగ్రహాన్ని స్థాపించడం విశేషమైంది. ఈ మహాకార్యాన్ని స్మరించుకుంటూ, 2025 అక్టోబర్ 22 నుండి 25 వరకు శ్రీరామనగర్‌లో నిర్వహించే 69వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని వికాసతరంగిణి సంకల్పించింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, శాస్త్రోక్త పద్ధతిలో ఆరాధన జరగని చిన్న చిన్న దేవాలయాల్లో భక్తులకు భగవత్సేవ, భాగవతసేవను సక్రమంగా అందించడం. ఆగమ శాస్త్రాలు నిర్వహణ లోనూ, ఆరాధన లోనూ అర్చకులపాత్ర ఎంతో ప్రధానమైనదన్న భావనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దారు. పెద్ద పెద్ద దేవాలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ, శాస్త్రోక్త ఆరాధనను ప్రజలకు చేరవేయాలన్నది ఈ సేవా కార్యం యొక్క ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమంలో అర్చకులు సిద్ధాంతి సదానిరంజన్‌తో పాటు శివాలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, కడెం రమేష్, సుందర్ రావు, రాజేందర్, రోజా, అరుణ, శోభా, కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామినేని హత్య చేసిన అంతకులను అరెస్టు చేయాలి..

**మధిర,నవంబర్11( మనవార్త)** మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావుని హత్య చేసిన హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్ రావు,ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు పెనరకాయల జంగారెడ్డి..మంగళవారం హైదరాబాదులోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.సిపిఎం పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు.పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్,కంచుమర్తి రామకృష్ణ,మద్దినేని నాగేశ్వరరావు,కండ్రా పిచ్చయ్య,కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షతోనే హత్య రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు.హంతకులను నేను స్వయంగా చూశాను..అని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు.రామారావు నిస్వార్థ నాయకుడు,వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు.రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు.గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడు లో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు.ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# టిప్పర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

**-సూచనలు వివరిస్తున్న సీఐ పులి రమేష్,,ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్...**

**ఎల్కతుర్తి నవంబర్ 11 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని డిబిఎల్ రోడ్ వర్క్స్ కంపెనీ పి ఆర్వో ఆధ్వర్యంలో



మంగళవారం ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై అక్కెనపెల్లి ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది కలిసి డ్రైవర్లకు రోడ్డు భద్రతా సూచనలు అందించారు.డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను కలిగి ఉండాలని, నిర్ణీత యూనిఫారం ధరించాలని, మద్యం సేవించి వాహనం నడవరాదని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా, ఓవర్ స్పీడ్, ఓవర్‌లోడ్ చేయరాదని, వాహనాల సురక్షిత ప్రయాణం అన్నింటికంటే ముఖ్యమని వివరించారు.ఏదైనా అప్రమత్త పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి డ్రైవర్ కూడా భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డిబిఎల్ సంస్థ ఉద్యోగులు, టిప్పర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తరలిస్తే కేసులు

**-వాహనాల టాక్స్ ను క్రమం తప్పకుండా చెల్లించాలి...**
**-పన్ను చెల్లించని వాహనాలకు భారీ జరిమానా...**
**-నిరంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు...**
**-మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్...**



**రాజన్న సిరిసిల్ల నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి )** స్కూల్స్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే, అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ వంశీధర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించని, ఫిట్నెస్ లేని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఎఎంవిఐ పృధ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంచుకోవాలి...

**-తొగిట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ...**

**చిన్న శంకరంపేట నవంబర్ 11( మన వార్త ప్రతినిధి)**ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని అందరూ బాగుండాలని



అందరిలో పెరుగుతున్న ఈర్ష ద్వేషం అసూయ తొలగించాలని భగవంతుని వేడుకున్నట్లు తొగిట పీఠాధిపతి మాధవ నంద సరస్వతి స్వామీజీ అన్నారు, చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ శివ పంచాయతన దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయము నుండే స్వామివారికి అభిషేకం నవగ్రహ పూజ, గణపతి హోమంతో, పాటు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ వేడుకలకు పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ హాజరయ్యారు, ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాలను అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామి ఆరాధన ఉత్సవ కార్యక్రమం బసవ కళ్యాణంలోని సదానంద మఠం లో నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలిపారు, మిర్జాపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఇంతింతై వటుడింతయ్ అన్న విధంగా 14 సంవత్సరాలుగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంచుకోవాలని ఇతరుల పట్ల ప్రేమ ఆప్యాయతతో ఉండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతరాజు రమణ, జనార్ధన్, శ్రీమాన్ రెడ్డి, యాదవరావు, శ్రీనివాస్ రెడ్డి, రాజు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ ప్రభాకర్, రాజాసింగ్, మోహన్ నాయక్, చిరంజీవి, భైరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవోలు రోజు సమీక్ష చేయాలి

**-ఎంపీడీఓలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడాలి...**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 11(మన వార్త)**జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లాలోని జడ్పీ సీఈవో, ఆర్డీవోలు, మండల ప్రత్యేక



అధికారులు, ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, పీడీ హౌసింగ్ తో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు ఉంటే తహసీల్దార్లతో ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడాలని ఆదేశించారు. తమ పరిధిలోని రీచ్ ల నుంచి ఇసుక తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై రోజు టెలీ కాన్ఫరెన్స్ చేయాలని సూచించారు. పీడీ హౌసింగ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తమ మండలాల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతి పరిశీలించాలని ఆదేశించారు. హౌసింగ్, ఇతర అధికారులు తమ పరిధిలో ఇండ్ల ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలని, పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేం దుకు సిద్ధం చేయాలని సూచించారు. త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.

# వరి పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

**చేగుంట నవంబర్ 11( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో సుమారు 100 ఎకరాలలో పంట నష్టం జరిగింది, సీడ్ కంపెనీ విత్తనాల వల్లనే నష్టపోయామని రైతులు పోలీసులకు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎండిపోయిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారులు పరిశీలించి శాస్త్రవేత్తలకు సమాచారం అందజేశారు, విషయం తెలుసుకున్న శాస్త్రవేత్తలు మంగళవారం గ్రామానికి చేరుకున్న శాస్త్రవేత్తలు వంట పొలాలను పరిశీలించారు, ఎందుకు ఈలింగ్ రాలేదు ఎండిపోవడానికి గల కారణాలను పరిశీలించి నమూనాలను తీసుకెళ్లారు రైతులకు తగు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ తో పాటు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ, ఎన్ ప్రొఫెషనల్ శ్రీకాంత్ చేగుంట మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తో పాటు రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్ రైతులు లక్ష్మి గణేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

**కల్వకుర్తి. నవంబర్ 11 మన వార్త ప్రతినిధి** డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆమనగల్లు మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి రాక.రేపు బుధవారం 12 - 11 - 2025 నాడుఆమనగల్లు మార్కెట్ యార్డు ఆవరణలో ఆమనగల్ సింగల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్నిప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.మధ్యాహ్నం 1: 00 గంటకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, చేతులు మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు.బుధవారం స్థానిక విలేకరులతో వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ.వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని వరికి క్వింటాలుకు మద్దతు ధర రూపాయలు 2369 పైసలు మరియు సన్న రకం వడ్లకు రూపాయలు5, వందల బోనస్ ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వ్యవసాయ అధికారులు సరియగు సమయానికి హాజరు కావాలని గంప వెంకటేష్ గుప్తా కోరారు. ఈ సమావేశంలో సింగల్ విండో వైస్ చైర్మన్ డి. సత్యం, సింగల్ విండో సీఈఓ గోరటి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బీడీఎస్ సీటు సాధించిన లాస్యకు గౌడ సంఘ సభ్యులు ఘన సన్మానం...

**ఇల్లంతకుంట,నవంబర్ 11 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ముంజ భాస్కర్ వాసవి దంపతుల "లాస్య" బీడీఎస్ (BDS) సీటు సాధించినందుకు సోమవారం ఇల్లంతకుంట గౌడ సంఘ భవనంలో ఘనంగా న్మానించారు.గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య మాట్లాడుతూ "లాస్య" సాధించిన ఈ విజయంతో ఆమె కృషి,పట్టుదలం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది..అని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ నాయకుడు కాసుపాక శంకర్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు కూడా లాస్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్,కోశాధికారి ముంజ భాస్కర్,మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లులను పరిశీలించిన తహసిల్దార్ శివప్రసాద్...

**చేగుంట నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలంలోని పలు రైస్ మిల్లులను తహశీల్దార్ శివప్రసాద్ పరిశీలించారు మంగళవారం చేగుంట మండలంలోని అనంతసాగర్ లోని శివ సాయి రైస్ మిల్ మరియు బోనాల గ్రామంలోని భారతి రైస్ మిల్లును ఆయన పరిశీలించారు ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎంత ధాన్యం వచ్చింది ఎంత ధాన్యం అవసరం ఉ ఒదన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు వచ్చిన లారీలను ఆపకుండా ధాన్యం వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని ధాన్యం దిగుమతిలో ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని ఆయన తెలిపారు. నాణ్యమైన ధాన్యం ఎన్నెన్నో ధాన్యం వస్తే తప్పకుండా దించుకుంటున్నామని దిగుమతి విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టడం లేదని రైస్ మిల్ యజమానులు రమేష్ లక్ష్మణ్ అధికారులకు తెలిపారు.




# కల్వకుర్తి లో త్వరలో గాంధీ మహాత్ముని నూతన విగ్రహా ప్రతిష్ట

**కల్వకుర్తి నవంబర్ 11 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని పాత గ్రామ పంచాయతీ లో భారత దేశ స్వాతంత్ర సమర యోధులు గాంధీ మహాత్ముని విగ్రహం గత కొన్ని నెలల కింద గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది.గాంధీ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని ఈ రోజు స్థలాన్ని పరిశీలించడం జరిగింది.త్వరలోనే నూతన విగ్రహం ఏర్పాటుచేయనున్నట్లుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఆర్య వైశ్య సంగం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,ప్రముఖ పారిశ్రామిక వేత్త జూలూరి రమేష్ బాబు వాస శేఖర్, శ్రీధర్, జగదీశ్వర్, గంధం ప్రసాద్, మిర్యాల రాజయ్య సంబు ముత్యాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, ఎజస్,మసుద్, శ్రీకాంత్,సంతు యాదవ్ తదితరులు ఉన్నారు.



# భారతరత్న బిరుదాంకితులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ వేడుకలు

**మధిర, నవంబర్11(మనవార్త)**మధిర మున్సిపల్ కార్యాలయం నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అబ్దుల్ కలాం ఆజాద్ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న బిరుదాంకితులు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారని, పత్రికలను స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్య కలిగించారని అంతేకాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలోనే ఐఐటి,యుజిసి ఐఐఎఫ్ సి,సంగీత అకాడమీ సాహిత్య అకాడమీ మొదలైన జాతీయ సంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారని కొనియాడారు ఆయన జయంతి జాతీయ విద్య దినోత్సవం గా జరపడం సంతోషకరమని జరపడం సంతోషంగా ఉందన్నారు క్రమశిక్షణ ఆలోచనతో సమాజ శ్రేయస్సు కోసం అబ్దుల్ కలాం ఆజాద్ పాటుపడ్డారని ఆయన బాటలో యువత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శివ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు




# తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పై అభిమానం చాటుకున్న ఒక మధ్య తరగతి నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్

**వేములవాడ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి)**తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య– మాధవి పెళ్లిరోజు సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భీమేశ్వర స్వామి దేవస్థానంలో వారిద్దరి పేరు మీద అభిషేకం చేసిన ఒక మధ్య తరగతి వికలాంగుడు ఓదెల నరేష్ తదనంతరం వేములవాడ రాజన్న మెట్ల పైన వికలాంగులకు వృద్ధులకు మతిస్థిమితం లేని వాళ్లకు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరన్న మాధవి ఇద్దరి పేరు మీద అభిమానంతో ప్రేమతో నిండు మనసుతో వందమందికి అరటిపండ్ల పంపిణీ చేసిన వికలాంగుడు ఓదెల నరేష్ నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు. ఇంతవరకు ఎటువంటి ఉద్యోగం లేదు తన వయవదులైన తల్లిదండ్రులను పోషించడం కూడా చాలా కష్టంగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేస్తు కన్నీరు మున్నీరయ్యాడు మంచానికి పరిమితమైన తండ్రి ఇప్పుడు కుటుంబాన్ని పోషించలేకపోతున్నాడు చాలా పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరన్న పెళ్లి రోజు సందర్భంగా ఇతడికి న్యాయం చేయాలని ఇతడికి ప్రభుత్వం తరఫున ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పించాలని ఈరోజు పెళ్లి రోజు సందర్భంగా మనస్పూర్తిగా కోరుకుంటున్న వికలాంగుడు ఓదెల నరేష్



# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన చైర్మన్ రఘురాములు...

**–కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకూడదు చైర్మన్ రఘు రాములు...**

**చేగుంట నవంబర్ 11( మనవార్త ప్రతినిధి)**చేగుంట సోసైటీ పరిధిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ ఆయిత రఘురాములు పరిశీలించారు మంగళవారం చేగుంట సహకార సంఘం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం తేమ శాతా%శీ%, ధాన్యం లారీ లోడు చేయు వివరాలను సెంటర్ ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు తేమశాతం పరిశీలించి దాన్యం బస్తాల తూకం పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారికి అవసరమైతే టార్పాలిన్లు, సంచులు అందించాలని తూకమైన ధాన్యాన్ని రైస్ మిల్లుకు పోగానే రైతుకు సంబంధించి బస్తాలు అప్లోడ్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత ఉన్న రైస్ మిల్లులో ధాన్యాన్ని దిగుమతి చేసుకోకున్న తమ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సందీప్, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు శ్రీనాథ్, లక్ష్మణ్, విష్ణు, రమేష్, తోపాటు రైతుల పాల్గొన్నారు.



# నేలకొరిగిన మందారం ప్రజాకవి అందెశ్రీ...

**దేవరకద్ర,నవంబర్11(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా మదనాపురం మండల కమిటీ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కోటకొండ వెంకటేష్ మాట్లాడుతూ... అందెశ్రీ చిన్నతనం నుంచి మేకల కాపరిగా పశువుల కాపరిగా నిరుపేద కుటుంబంలో జీవించి చిన్నతనం నుంచే పాటలను పాడుకుంటూ అంచలంచలుగా ఎదిగి కళాకారునిగా పేరుపొంది ఎన్నో ప్రజల పోరాట పాటలను విప్లవ గీతాలను సినిమా పాటలను మత సాంస్కృతిక పాటలను మూఢనమ్మకాల పాటలను తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఏర్పాటుకు తన వంతు కృషిచేసిన తెలంగాణ గేయాన్ని రచించిన గొప్ప మేధావి కళాకారులను చైతన్యపరిచే తెలంగాణ కోసం ఎంతో కృషి చేసినటువంటి ప్రజా కవి వారికి ప్రజానాట్యమండలి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాబృందం నాయకులు చిరంజీవి, చెన్నయ్య,మొగిలి,కెపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, ఆజ్జకొల్లు మాజీ సర్పంచ్ కురువ బుచ్చన్న,కోట్ల రాంరెడ్డి,వడ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల వద్ద కండోమ్స్ కలకాలం...

**–విద్య బుద్దులు నెరిపే చోట కాండోమ్స్ దర్శనం పై స్థానికులు అగ్రహం....**

**రామాయంపేట నవంబర్ 11( మన వార్త ప్రతినిధి )**కాట్రియాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద పదుల శంఖ్య లొ కండోమ్స్ దర్శనం..అగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోని ప్రభుత్వపాఠశాల వద్ద కండోమ్స్ ఎక్కడవి అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాల వద్ద కండోమ్ వాడి పడేసిన వారి పై చర్యలుజి తీసుకోవాలని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు,విద్యాశాఖ అధికారులు పాఠశాల ను పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటన పునారవృతం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యా శాఖ అధికారులదే అని స్థానికులు ఆరోపించారు,పోలీసులు విచారణ చేపట్టాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు విధులపై అవగాహన....

**చేగుంట నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండల పరిధిలోని మహిళా సంఘాల అధ్యక్షులకు స్థానిక ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ అవగాహన సదస్సు రెండు రోజులుగా నిర్వహించారు మంగళవారంతో ఈ సమావేశం ముగిసింది ఈ సదస్సులో గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా చేపట్టవలసిన



కార్యక్రమాల గురించి గ్రూపుల నుండి తీసుకున్న లోన్లు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే విషయాలను వారు తెలిపారు, రెండు రోజులపాటు శిక్షణ తీసుకున్న వారు గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని వారికి తెలియచేయాలని ఏపీఎం దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్ సీసీలు రామస్వామి, శంకర్, స్వామి, మమత, శ్వేత, తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది మహిళ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం ముందు తలవంచిన పేదరికం...

**-పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు నిరూపించిన పవన్...**
**-సర్కారు బడిలో చదివి న్యాయ విద్య పూర్తి...**
**-అక్కన్నపేటకు చెందిన పవన్ విజయం పవన్ విజయంపై మన వార్త ప్రత్యేక కథనం...**

**రామాయంపేట, నవంబర్ 9( మన వార్త ప్రతినిధి )**బీడీలు చుట్టుకొని, వ్యవసాయ కూలీ



పనులు చేసుకుంటూ జీవనం సాగించే నిరుపేద కుటుంబం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. అయినా పిల్లలను చదివించాలనే సంకల్పంతో ఇద్దరు కొడుకులను చదివించారు. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్, శైలజలు కూలీనాలీ చేసుకుంటూ బతుకు వెళ్ళదీస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. లక్ష్మణ్ మానసిక



పరిస్థితి సరిగా లేకపోవడంతో పార పని చేసుకుంటున్నాడు. తల్లి శైలజ బీడీలు చుడుతుంది. వీరి పెద్ద కొడుకు పవన్ మొదటి నుంచి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నాడు. డిగ్రీ పూర్తయిన తర్వాత వరంగల్ కాకతీయ



యూనివర్శిటీలో లా కోర్సు చదివాడు. లా పూర్తి చేసిన సందర్భంగా హైకోర్టులో లాయర్ సర్టిఫికెట్ అందుకున్నాడు. దీంతో ఆ కుటుంబంలో ఉన్నత చదువు చదివి ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచాడు. పవన్ ఆదివారం హైకోర్టు బార్ కౌన్సిల్ అసోసియేషన్ చైర్మన్ చేతుల మీదుగా లాయర్ సర్టిఫికెట్ అందుకున్నారు. నా తల్లిదండ్రులే నా విజయానికి మూల స్తంభం అని పవన్ బాబు వేగంగా తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని సాధించినందుకు పవన్‌ను గ్రామస్తులు అభినందించారు.

## గజగట్లపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**చిన్న శంకరంపేట నవంబర్ 11( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరాపేట మండలంలోని గజగట్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను మండల విద్యాధికారి పుష్పవేని ఆకస్మికంగా తనిఖీ చేశారు,



తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు ఎఫ్ఎల్ఎన్ బోధన పద్ధతితో పాటు వ్యక్తిగత పద్ధతులతో కూడా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అంకితభావంతో బోధించాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు, చదువు యొక్క ప్రాముఖ్యతను ఆమె విద్యార్థులకు వివరించారు.

## రద్దీ ప్రాంతాలలో పోలీసులు తనిఖీ..



**జమ్మికుంట, నవంబర్ 11( మన వార్త ప్రతినిధి):**పట్టణంలో పోలిసులు తనిఖీలు నిర్వహించారు.డిల్లీలో జరిగిన ఘటనకు దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోలీసులు అప్రమత్తమయ్యారు. సిపి గౌస్ అలం ఆదేశాల మేరకు జిల్లా నార్కోటిక్ సీఐ పుల్లయ్య,పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అధ్వర్యంలో డాగ్ స్కాడ్, పోలీసుల బృందం బస్టాండ్,రైల్వే స్టేషన్,రద్దీ ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు.తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే,అనుమానాలు తలెత్తినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సీఐ రామకృష్ణ గౌడ్,ఎస్సై నాగరాజు, డాగ్ స్క్వాడ్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంటలో 17 న లక్ష దీపోత్సవ...

**జమ్మికుంట, నవంబర్ 11( మన వార్త ప్రతినిధి):**కార్తీక మాసాన్ని పురస్కరించుకుని



జమ్మికుంట పట్టణంలో విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 17 సోమవారం రోజున నిర్వహిస్తున్నారు.నిర్వహణ కార్యక్రమ కన్వీనర్ బచ్చు శివకుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, పొనగంటి రవికుమార్, ముష్కే వీర రాజు, గందె రఘు ,పాకాల రవీందర్ రెడ్డి, యమసాని సురేష్, కొండ్ల పాపయ్య, కైలాస కోటి గణేష్, ఆరెల్లి శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మైనారిటీ గురుకులంలో ఘనంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే, మైనారిటీ వెల్ఫేర్ డే వేడుకలు



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, నవంబర్ :11 (మన వార్త ప్రతినిధి):** దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం ( నేషనల్ ఎడ్యుకేషన్ డే ) మరియు మైనారిటీ వెల్ఫేర్ డే వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆ వేడుకలలో భాగంగా తెలంగాణ మైనారిటీ గురుకులం కొత్తగూడెం బాయ్స్ స్కూల్లో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి మైనారిటీ నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ, విద్య ద్వారానే మైనారిటీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ు ఎస్కే కాజా మియా, సెక్రటరీ రషీద్, చీఫ్ అడ్వైజర్ మూర్తిజా అలీ ఖాన్, ఇస్లాం ప్రెసిడెంట్ ఎం.డి. గౌసుద్దీన్ ు పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా భారీగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన కలెక్టర్...




**కరీంనగర్ ,నవంబర్ :11 (మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళోత్సవ్ పోటీల్లో జిల్లాకు చెందిన కేజీబీవీ తిమ్మాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నంపల్లి విద్యార్థులు మొదటి స్థానంలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే.థియేటర్ ఆర్ట్స్ గ్రూపులో తిమ్మాపూర్ కేజీబీవీ విద్యార్థులు, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ గ్రూప్ లో వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కేజీబీవీ తిమ్మాపూర్, జడ్పీహెచ్ఎస్, వెన్నంపల్లి విద్యార్థులను అభినందించారు. జాతీయ పోటీలోనూ రాణించాలని ఆకాంక్షించారు.

## కమలాపూర్ లో ప్రణవ్ బాబు చొరవతో అంధుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు...



**కమలాపూర్, నవంబర్ 11(మనవార్త)** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎత్తి పతి బిక్షపతి అనే వ్యక్తికి పదవ తరగతి చదువుతున్న సమయంలో రెండు కళ్ళు కోల్పోవడం జరిగింది.అతనికి ఉండడానికి ఇల్లు లేక చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించి నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి చేతుల మీదుగా మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రణవ్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు. ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పట్టం కట్టాలని తౌటం ఝాన్సీ రాణి కోరినారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, కంభంపాటి ప్రసాద్,ఆన్ కార్ అశోక్, మౌటం రమేష్,మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ,జిల్లా కాంగ్రెస్ ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, పుల్ల శోభన్, వాయినాల సాంబయ్య,మస్నా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 100 షేర్లకు మరో 100 షేర్లు ఫ్రీగా ఇస్తోన్న కంపెనీ...




**న్యూఢిల్లీ,** ఫైనాన్సియల్ సర్వీసెస్ రంగంలోని స్మాల్ క్యాప్ కేటగిరి కంపెనీ ఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. కంపెనీ బోర్డు డైరెక్టర్స్ తమ షేర్ హోల్డర్లకు బోనస్ షేర్లు జారీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది. 100 షేర్లు కొన్న వారికి మరో 100 షేర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డు తేదీని నవంబర్ 14గా నిర్ణయించినట్లు తెలిపింది. ఆలోపు కొన్నవారికే ఛాన్స్.స్మాల్ క్యాప్ కేటగిరిలోని ఫైనాన్సియల్ సర్వీసెస్ సెక్టార్ కంపెనీ ఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. బోర్డు డైరెక్టర్స్ ఇటీవలే సమావేశమై బోనస్ షేర్లు జారీ చేయడానికి ఆమోదం తెలుపినట్లు వెల్లడించింది. ప్రతి ఒక్క షేరుకు మరో షేరు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ఈ బోనస్ షేర్ల రికార్డు డేట్ నవంబర్ 14గా నిర్ణయించినట్లు తెలిపింది. అంటే ఆ రోజు లోపు ఈ కంపెనీ షేర్లు కొనుగోలు చేసిన వారికి అర్హత లభిస్తుంది. డీమ్యాట్ ఖాతాలోకి ఉచితంగా షేర్లు వచ్చి చేరతాయి.ఎవరైతే కంపెనీకి చెందిన 1 షేరును డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉంటారో వారికి 1 ఈక్విటీ షేరు బోనస్ రూపంలో అదనంగా లభిస్తుంది. నవంబర్ 14కి ఇంకా 3 రోజులే సమయం ఉంది. 3 రోజుల్లో ఈ కంపెనీ షేర్లు ఎక్స్-బోనస్ ట్రేడింగ్ నిర్వహిస్తాయి. అంటే నవంబర్ 13వ తేదీ మార్కెట్లు ముగిసే సమయానికల్లా ఈ కంపెనీ షేర్లు కొనుగోలు చేసి ఉంటే ఎన్ని షేర్లు కొంటే అన్ని షేర్లు ఉచితంగా లభిస్తాయి. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత 6 నెలల్లో సుమారు 26 శాతం లాభాన్ని అందించింది.కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం.. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఇటీవలే సమావేశమై 1:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయడానికి ఆమోదం తెలిపారు. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరుని తమ డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉన్నవారికి రూ. 2 ఫేస్ వ్యాల్యూ ఉండే 1 ఈక్విటీ షేరుని బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేస్తారు. ఈ బోనస్ షేర్లు అందుకునేందుకు అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించేందుకు రికార్డు డేట్ నవంబర్ 14గా నిర్ణయించారు.క్రితం రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్ లో ఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ షేరు ధర 4.6 శాతం లాభంతో రూ. 137 వద్ద ముగిసింది. ఇవాళ లాభాల్లో ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఈ వార్త రాసే సమయానికి 1.23 శాతం లాభంతో రూ.138.75 వద్ద ట్రేడవుతోంది. ఇక ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 160, కనిష్ఠ ధర రూ. 101గా ఉన్నాయి. గత వారం రోజుల్లో ఈ షేరు 3 శాతం లాభాన్ని ఇచ్చింది. గత నెల రోజుల్లో 0.65 శాతం మాత్రమే పెరిగింది. గత ఆరు నెలల్లో 28 శాతం లాభాన్ని అందించింది. గత ఏడాది కాలంలో 3 శాతం నష్టపోయింది. గత ఐదేళ్లలో 31 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 1450 కోట్ల వద్ద ఉంది.

# దక్షిణాఫ్రికా సిరీస్‌కు రెడీ సిరాజ్!




**ముంబై,** ఈ నెల 14న నుంచి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తొలి మ్యాచ్ జరుగనున్నది. డిఫెండింగ్ వరల్డ్ టెస్ట్ చాంపియన్ దక్షిణాఫ్రికాపై మెరుగైన ప్రదర్శన చేయాలని టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ భావిస్తున్నాడు. సిరాజ్ భారత బౌలింగ్ లైనప్‌కు నాయకత్వం వహించనున్నాడు. టాప్ టెస్ట్ ర్యాంకర్ జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బౌలింగ్ భారం మోయబోతున్నాడు. 2025–27 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్ అత్యధిక వికెట్లు తీసిన ఈ హైదరాబాద్ బైలర్ స్వదేశంలో జరుగనున్న టెస్ట్ సిరీస్‌లో తనదైన ముద్రవేయాలని భావిస్తున్నాడు. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత జట్టు మూడోస్థానంలో ఉంది. ఈ సైకిల్ ప్రారంభంలో స్వదేశంలో జరిగిన టెస్టుల్లో భారత జట్టు వెస్టిండిస్‌ను ఓడించడంతో పాటు ఇంగ్లండ్‌తో జరిగిన ఐదుటెస్టుల 2–2తో సిరీస్‌ను సమం చేసింది. అదే సమయంలో దక్షిణాఫ్రికా పాకిస్తాన్‌తో జరిగిన 1–1తో డ్రాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ని సాధించింది. ఈ సిరీస్ **WTC** సైకిల్‌లో కీలకమైంది తెలిపాడు. దక్షిణాఫ్రికా డిఫెండింగ్ చాంపియన్స్ కాబట్టి.. పాకిస్తాన్‌తో జరిగిన సిరీస్‌ను 1–1తో డ్రా చేసుకున్నప్పటికీ.. ఆ జట్టుపై రాణిస్తామని సిరాజ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం టీమిండియా మంచి ఫామ్‌లోనే ఉందని తెలిపాడు. ఇంగ్లండ్‌పై రాణించడంతోపాటు వెస్టిండీస్ సిరీస్‌ను గెలిచామని సిరాజ్ జియోస్టార్‌తో చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోనూ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. వెస్టిండీస్‌పై సైతం అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. రెండు మ్యాచుల్లో పది వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని.. సవాల్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిరాజ్ తెలిపాడు.

# శ్రేయాస్ అయ్యర్ ఆక్సిజన్ 50కి పడిపోయింది..



**ముంబై** ఇండియన్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్.. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ విషయం తెలిసిందే. డైవింగ్ చేస్తూ క్యాచ్ అందుకోబోయిన అయ్యర్‌కు గాయమైంది. దీంతో అతని స్ప్లీన్ భాగంలో తీవ్ర స్థాయిలో రక్త స్రావం అయ్యింది. సిడ్నీ ఆస్పత్రిలో చికిత్స తర్వాత అతన్ని డిశ్చార్జ్ చేశారు. అతను కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని భావిస్తున్నారు. అయితే దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు అతను దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయ్యర్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు చాలా సమయం పడుతుందని ఓ నివేదిక ద్వారా తెలిసింది. ప్రమాదం జరిగిన తర్వాత శ్రేయాస్ తీవ్ర స్థాయిలో ఇబ్బందిపడ్డాడు. ఆ సమయంలో అతని ఆక్సిజన్ 50కి పడిపోయినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతను కనీసం పది నిమిషాలు కూడా నిలబడలేకపోయాడని చెప్పారు. అతను పూర్తిగా బ్లాకౌట్‌కు గురయ్యాడని, మళ్లీ సాధారణ స్థాయికి వచ్చేందుకు చాలా సమయం పట్టిందని ఒకరు వెల్లడించారు. ఆస్ట్రేలియా సిరీస్‌లో అయ్యర్ రెండు వన్డేల్లో 72 రన్స్ చేశాడు. అడిలైడ్ వన్డేలో రోహిత్ శర్మతో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. శ్రేయాస్ త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్‌కు అతను అండగా ఉంటాడని భావిస్తున్నారు. ఈ ఏడాది ఆడిన 11 వన్డేల్లో అయ్యర్ 49 సగటుతో 496 రన్స్ చేశాడు.

# ఆర్‌సీబీ రిటైన్‌లో ముగ్గురు ఖతర్నాక్ ప్లేయర్లు!



**ముంబై,** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారిగా టైటిల్ గెలిచి, 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. జట్టు విజయంలో ఆల్‌రౌండర్ల పాత్ర చాలా కీలకమైనది. రాబోయే ఐపీఎల్ 2026 మినీ–వేలం నేపథ్యంలో, తమ ప్రధాన ఆటగాళ్లను, ముఖ్యంగా మ్యాచ్ విన్నర్లైన ఆల్‌రౌండర్లను అట్టిపెట్టుకోవడం బెంగళూరు జట్టు యాజమాన్యానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. గతేడాది అద్భుత ప్రదర్శన చేసి, టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ఆల్‌రౌండర్లలో ముఖ్యంగా దృష్టి సారించాల్సిన ముగ్గురు ఆటగాళ్లు ఎవరో ఓసారి చూద్దాం.. కృనాల్ పాండ్యా : స్వదేశీ ఆల్‌రౌండర్లలో కృనాల్ పాండ్యాను అట్టిపెట్టుకోవడం **RCB**కి ఎంతో అవసరం. అతను జట్టుకు అద్భుతమైన సమతుల్యతను అందించాడు. కృనాల్ తన అనుభవంతో కూడిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో మధ్య ఓవర్లలో పరుగులు నియంత్రించడమే కాక, కీలకమైన వికెట్లు కూడా తీశాడుబ్యాటింగ్‌లో కూడా దిగువ మధ్య వరుసలో వచ్చి మెరుపులు మెరిపించాడు. ముఖ్యంగా జట్టు ఒత్తిడిలో ఉన్నప్పుడు తన బ్యాట్‌తో విలువైన పరుగులు సాధించాడు. మొత్తంగా ఐపీఎల్ 2025 సీజన్‌లో 17 వికెట్లు తీసి, 109 పరుగులు చేసి, జట్టుకు 'అత్యంత విలువైన ఆటగాడిగా' నిలిచాడు. ఇతను **RCB**కి అద్భుతమైన కొనుగోలు అని చెప్పవచ్చుకృనాల్ పాండ్యాను రిటైన్ చేసుకోవడం ద్వారా, భారతీయ ఆల్‌రౌండర్ స్థానాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటు, జట్టులోని అనుభవాన్ని కూడా **RCB** కాపాడుకోగలదు. 2. టిమ్ డేవిడ్ : విధ్వంసకర ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న టిమ్ డేవిడ్ బెంగళూరు జట్టుకు ఒక పవర్ హౌస్. డెత్ ఓవర్లలో సిక్సర్లు బాదగల సామర్థ్యం ఇతని సొంతం. అనేక సందర్భాల్లో ఇతను ఆఖరి ఓవర్లలో అసాధారణమైన ఇన్నింగ్స్‌లు ఆడి, మ్యాచ్‌లను గెలిపించాడు. అతని ప్రధాన బలం బ్యాటింగ్‌లో ఉన్నప్పటికీ, అవసరమైతే పార్ట్–టైమ్ బౌలింగ్‌తో కూడా ఉపయోగపడగలడు. డేవిడ్ వంటి పవర్ హిట్టర్‌ను కోల్పోవడం ఏ జట్టుకైనా నష్టమే. అందుకే, ఫ్యూచర్‌ను దృష్టిలో ఉంచుకుని, అతన్ని రిటైన్ చేసుకోవడం ద్వారా ఫినిషర్ పాత్రకు భరోసా లభిస్తుంది. 3. రొమారియో షెఫర్డ్ : వెస్టిండీస్‌కు చెందిన రొమారియో షెఫర్డ్ విదేశీ ఆల్‌రౌండర్ కోటాను బలోపేతం చేయగలడు. ఇతను కేవలం పవర్ హిట్టర్ మాత్రమే కాదు, వికెట్లు తీయగల ఫాస్ట్ బౌలింగ్ ఆప్షన్ కూడా. ఒకే ఆటగాడిలో ఈ రెండు నైపుణ్యాలు ఉండటం జట్టుకు అదనపు బలం. జట్టులో ఆల్‌రౌండర్ల లోతును పెంచడానికి రొమారియో షెఫర్డ్ సరైన ఆటగాడు. కొన్ని మ్యాచ్‌ల్లో అద్భుతమైన ప్రదర్శనతో తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. ఒకవేళ విదేశీ ఆల్‌రౌండర్ల స్థానంలో మార్పు అవసరమైతే, అనుభవం, నిలకడ కోసం **RCB** ఇతన్ని అట్టిపెట్టుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025లో గెలిచిన జట్టు కోర్‌ను అలాగే ఉంచాలని **RCB** భావిస్తున్నప్పటికీ, వేలంలో మరిన్ని మార్పులు చేయాల్సి వస్తుంది. కృనాల్ పాండ్యా, టిమ్ డేవిడ్ వంటి కీలకమైన ఆల్‌రౌండర్లను రిటైన్ చేసుకోవడం ద్వారా, జట్టులోని సమతుల్యతను, మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యాన్ని కాపాడుకోవడానికి **RCB** ప్రయత్నిస్తుంది. ఈ రిటెన్షన్స్ జట్టును మరింత స్థిరంగా, 2026 సీజన్‌కు సిద్ధంగా ఉంచుతాయి.

# రంజీల్లో జమ్ముకశ్మీర్ సంచలనం...



**–65 ఏళ్లలో ఢిల్లీపై తొలి విజయం..!**

**ముంబై,** రంజీ ట్రోఫీలో మరో సంచలనం నమోదైంది. మేఘాలయ బ్యాటర్ ఆకాశ్ కుమార్ చౌదరి ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో రికార్డు నెలకొల్పగా.. దేశవాళీలో పెద్ద జట్టైన ఢిల్లీపై జమ్ము కశ్మీర్ జయభేరి మోగించింది. 65 ఏళ్లలో మాజీ ఛాంపియపై ఆ జట్టుకు ఇదే తొలి విజయం. కమ్రాన్ ఇక్బాల్(133 నాటౌట్), అకీబ్ నబీ(5–35), వన్షాజ్ శర్మ(6–68) బంతితో చెలరేగడంతో దశాబ్దాల కలను సాకారం చేసుకుంది. చిరస్మరణ విజయంతో జమ్ము టీమ్ ఎలైట్ గ్రూప్ డీలో రెండో స్థానానికి ఎగబాకింది. రంజీ ట్రోఫీలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన జమ్ము కశ్మీర్ జట్టు ఢిల్లీకి ఊహించని షాకిచ్చింది. పటిష్టమైన ఢిల్లీ బ్యాటింగ్ లైనప్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ జమ్ము బౌలర్లు తక్కువకే కట్టడి చేశారు. అకీబ్ నబీ(5–35), వన్షాజ్ శర్మ(6–68)లు విజృంభించి విజయానికి బాటలు వేశారు. అనంతరం 179 పరుగుల ఛేదనలో జమ్ము కశ్మీర్ ఓపెనర్ ఖమ్రాన్ ఇక్బాల్ (133 నాటౌట్) శతకంతో కదం తొక్కాడు. క్రీజులో పాతుకుపోయిన కమ్రాన్‌ను ఔట్ చేసేందుకు ఢిల్లీ బౌలర్లు తీవ్రంగా ప్రయత్నించినా లాభం లేకపోయింది. నబీ దెబ్బకొట్టినా..తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీని అకీబ్ నబీ కోలుకోలేని దెబ్బ తీశాడు. టాపార్డర్ విఫలమైనా కెప్టెన్ అయుష్ బదొని(64), ఆయుష్ డొసెజా(65), సుమిత్ మథూర్(55) అర్ధ శతకాలతో జట్టును ఆదుకున్నారు. ఆఖర్లో అకీబ్ ముష్తాక్(2–30) తిప్పేయగా ఢిల్లీ 211కే ఆలౌటయ్యింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన జమ్ము కశ్మీర్ సారథి పరాస్ డోగ్రా(106), అబ్దుల్ సమద్(85)ల మెరుపులతో మూడొందలు కొట్టింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా పెద్ద స్కోర్ చేయాలనుకున్న ఢిల్లీ బ్యాటర్లను వన్షాజ్ శర్మ(6–68) వికెట్ వేటతో హడలెత్తించాడు. ఆయుశ్ బదొని(72), ఆయుశ్ డొసెజ్(65)లు పోరాడినా.. మిడిలార్డర్, టెయిలెండర్లను వన్షాజ్ పెవిలియన్ పంపగా 277కే ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసింది. ప్రత్యర్థి నిర్దేశించిన ఛేదనలో జమ్ము ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్(133 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. ఢిల్లీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న అతడు.. 20 ఫోర్లు, 3 సిక్సర్లతో జట్టుక చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టాడు.

## 'పొలిమేర' మేకర్స్‌తో అల్లరి నరేష్ కొత్త మూవీ...




**హైదరాబాద్,**టాలీవుడ్ నటుడు అల్లరి నరేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా థ్రిల్లర్ '12 రైల్వే కాలనీ'. ఈ సినిమాకు నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తుండగా.. 'శ్రీనివాస సిల్వర్ స్క్రీన్' బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నాడు. డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. 'పొలిమేర' మరియు 'పొలిమేర 2' వంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలను అందిస్తూ షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.

## రామ్‌చరణ్‌లో విస్ఫోటనం చూశా...




**– 'చికిరి చికిరి ' సాంగ్‌పై ఆర్జీవీ ప్రశంసలు...**

**హైదరాబాద్,**వివాదాస్పద చర్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే వ్యక్తి రామ్ గోపాల్ వర్మ. వెండితెరపై ఆయన దర్శకత్వ శైలి ఎంత విలక్షణంగా ఉంటుందో, మాట్లాడే తీరు, ఆలోచనలు వ్యక్తపరిచే తీరు అంతకంటే విచిత్రంగా ఉంటాయి. శివ, అంతం, రక్తచరిత్ర, సత్య వంటి సినిమాలతో ఇండియన్ సినిమాకు కొత్త గ్రాఫ్ చూపించిన ఆర్జీవీ అప్పుడప్పుడూ సోషల్‌మీడియాలో చేసే ట్వీట్లు కాంట్రవర్సీ అవుతుంటాయి. అసలు వర్మ ఎప్పుడు ఎలా మాట్లాడతాడో కూడా కొన్నిసార్లు ఊహించడం కష్టంగా ఉంటుంది. అయితే ఆయన్ని ఎంతమంది తిడతారో అంతకంటే ఎక్కువ మంది అభిమానిస్తుంటారు కూడా.గతంలో ఆర్జీవీ, మెగా ఫ్యామిలీపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద చర్చలకే దారి తీశాయి. పవన్ కళ్యాణ్, చిరంజీవిని వ్యంగ్యంగా టార్గెట్ చేస్తూ ఆయన కొన్ని వీడియోలు కూడా రిలీజ్ చేశారు. అయితే వర్మలో ఇటీవల స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ప్రస్తుతం 'శివ' రీ రిలీజ్ ప్రమోషన్లలో బిజీగా ఉన్న వర్మ.. ఇటీవల టోన్ మార్చుకున్నాడు. చిరంజీవి బహిరంగ క్షమాపణలు చెప్పి అందరినీ షాక్‌కి గురిచేశాడు. 'మిమ్మల్ని బాధపెట్టినట్లయితే క్షమాపణలు కోరుకుంటున్నాను. మీ పెద్ద మనసుకు ధన్యవాదాలు' అంటూ ఆర్జీవీ ట్వీట్ చేశాడు. ఆ పోస్ట్ చూసిన నెటిజన్లు అసలు వర్మకి ఏమైంది.. ఇలా మారిపోయాడు అంటూ కామెంట్లు చేశటాఆ షాక్ నుంచి మెగా ఫ్యాన్స్ ఇంకా తేరుకోకముందే ఆర్జీవీ మరో ట్విస్ట్ ఇచ్చాడు. రామ్‌చరణ్ , జాన్వీ కపూర్ జంటగా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది' చిత్రానికి ఇటీవల 'చికిరి చికిరి' అంటూ ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 11న విడుదలైన ఈ సాంగ్ యూట్యూబ్‌లో రికార్డులు క్రియేట్ చేస్తోంది. చరణ్ డ్యాన్స్, గ్రేస్‌ని ఆడియన్స్ ఫిదా అయిపోయారు. సోషల్‌మీడియాలో ఎక్కడ చూసినా ఈ సాంగ్‌కి డ్యాన్స్ చేస్తున్న వీడియోలే కనిపిస్తున్నాయి. తాజాగా ఆ సాంగ్‌పై స్పందించిన వర్మ.. రామ్‌చరణ్‌పై ప్రశంసలు కురిపించాడు.'సినిమా అనేది ఒక కళ. డైరెక్షన్, మ్యూజిక్, సినిమాటోగ్రఫీ ఇలా ఏదైనా కావొచ్చు. కానీ దాని లక్ష్యం మాత్రం ఒక్కటే. హీరోని ఎలివేట్ చేయడం. చాలారోజుల తర్వాత రామ్‌చరణ్‌లోని అసలైన బ్లాసింగ్ పవర్‌ని 'పెద్ది'లోని చికిరి చికిరి సాంగ్‌లో చూశా. అవసరపు మెరుపులు, భారీ సెట్లు, వందలాది మంది డ్యాన్సర్ల మధ్య కాకుండా ఒక స్టార్ హీరో తన సహజశక్తితో, రియలిస్టిక్ ఎనర్జీతో నిలిచినప్పుడు మరింతగా ప్రకాశిస్తాడు. బుచ్చిబాబు అది అర్థం చేసుకున్నాడు. అందుకే చరణ్ ఈ పాటలో సినిమాటిక్ ఐకాన్‌లా కనిపించాడు" అని వర్మ ప్రశంసలు కురిపించాడు. ఆర్జీవీ ట్వీట్‌పై మెగా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌చరణ్ గురించి వర్మ కరెక్ట్‌గానే చూపించాడని, చరణ్ డిఫరెంట్ మోడ్‌లో అదరగొట్టేశాడని, సాంగ్‌లో బుచ్చిబాబు విజన్ స్పష్టంగా కనిపిస్తోందని కామెంట్లు చేస్తున్నారు.

## 'ది గర్ల్‌ఫ్రెండ్' సక్సెస్ మీట్...



**–ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ...**

**హైదరాబాద్,**నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఈ సినిమాకు ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. అయితే ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ రూమర్స్ తర్వాత రష్మిక %-% విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్థమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

## కోలీవుడ్‌ని ఫాలో అవుతోన్న జక్కన్న...




**–గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్‌లో వాటికి నో పర్మిషన్...**

**హైదరాబాద్,**టాలీవుడ్ లో విజువల్ స్పెక్టాకిల్‌కు పునాది వేసిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి ఓ పాన్ వరల్డ్ మూవీ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు భారతీయ సినీ ప్రపంచంలోనే అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌గా ఈ చిత్రం నిలిచింది. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి సినిమాలతో భారత సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లిన రాజమౌళి, ఈసారి తన స్కేల్‌ను మరింత పెంచుతున్నారని సమాచారం.ఈ సినిమా మహేష్ కెరీర్‌లో 29వ చిత్రం. అడ్వెంచర్ యాక్షన్ జానర్‌లో, ఇండియానా జోన్స్ తరహాలో ప్రపంచం నలుమూలలా జరిగే యాక్షన్ సీక్వెన్స్‌తో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఇది. కథ, సన్నివేశాలు, పాత్రల బిల్డ్ అప్ అన్నీ రాజమౌళి మార్క్‌లోనే ఉండబోతున్నాయని తెలుస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ మూవీలో 'కుంభ' అనే పవర్‌ఫుల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇటీవల విడుదల చేసిన ఆయన ఫస్ట్‌లుక్ సెన్సేషన్‌గా మారింది. ఈ చిత్ర నిర్మాణ విలువలు, లొకేషన్లు, **VFX** వర్క్ అన్నీ హాలీవుడ్ స్టాండర్డ్స్‌కి దగ్గరగా ఉంటాయని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.ఇక ఈ సినిమాకు సంబంధించిన భారీ గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్ నవంబర్ 15న జరగబోతున్నట్లు ఇప్పటికే అఫీషియల్‌గా ప్రకటించారు. అయితే ఈ ఈవెంట్‌కు సంబంధించి ఒక ఆసక్తికర విషయం వినిపిస్తోంది. ఈ కార్యక్రమానికి కెమెరాలు అనుమతించరట. మీడియా లైవ్ టెలికాస్ట్ లేకుండా ఈవెంట్ జరగొచ్చని, అక్కడ జరిగిన ప్రతి అంశం ప్రత్యేక బృందం ద్వారా రికార్డ్ చేసి, ఎడిట్ చేసి ఆ తర్వాత పబ్లిక్‌కు రిలీజ్ చేసే అవకాశం ఉందని సమాచారం. ఈ పద్ధతిని తమిళ ఇండస్ట్రీ ఎప్పటి నుంచో ఫాలో అవుతోంది. అక్కడ సినిమాలకి సంబంధించి ఏదైనా పెద్ద ఈవెంట్ జరిగితే ప్రత్యేకంగా షూట్ చేసి రెండు మూడు వారాల తర్వాత దాన్ని టీవీలో గానీ, అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో గానీ టెలికాస్ట్ చేస్తుంటారు. ఈలోగా ఈవెంట్‌కి సంబంధించి వీడియోలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.తాజాగా **SSMB29** గ్లోబల్ ట్రోటర్ ఈవెంట్ విషయంలోనూ రాజమౌళి ఇదే పద్ధతిని ఫాలో కానున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు రాజమౌళి చేసే ప్రతి సినిమా మార్కెటింగ్‌కు ఒక కొత్త ప్రమాణాన్ని సెట్ చేసింది. బాహుబలి ప్రమోషన్ స్ట్రాటజీ, ఆర్‌ఆర్‌ఆర్ గ్లోబల్ క్యాంపెయిన్.. ఇప్పుడు అదే స్టైల్లో **SSMB29** ప్రమోషన్ ఎలా ఉంటుందోనని ఇండస్ట్రీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ ఈవెంట్లో టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు మహేశ్‌బాబు లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేస్తారని తెలుస్తోంది. ఈ ఈవెంట్ హీట్‌ను మరింత పెంచుతూ మేకర్స్ ఒక స్పెషల్ సాంగ్ రిలీజ్ చేశారు. కీరవాణి సంగీత సారథ్యంలో శృతిహాసన్ స్వరంతో వచ్చిన ఈ మెలోడిక్ ట్రావెల్ వైబ్ ఉన్న సాంగ్ సోషల్ మీడియాలో దూసుకుపోతోంది. మహేష్ బాబు అడ్వెంచర్ జర్నీని సూచిస్తూ వచ్చిన ఈ పాటలో ధైర్యం, ప్రపంచ అన్వేషణ చేసే స్పిరిట్, హీరో విజన్‌ను సూచించేలా లిరిక్స్ వినిపిస్తున్నాయి. మొత్తమ్మీద గ్లోబల్ ట్రోటర్ ఈవెంట్ భారత సినిమా ప్రతిష్ఠ, మార్కెట్, విజువల్ కల్చర్ అన్నింటినీ మరో స్థాయికి తీసుకెళ్లేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com